


మహా సిటీ

# నమస్తే NRI.నెట్

World Digital News Portal For NRI Telugus

మే, 2022 సంపుటి 11 , సంచిక 12

www.namastenri.net





ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన ఫలప్రదం 4వ పేజీలో...




ఘనంగా టీఆర్ఎస్ 21వ ఆవిర్భావ దినోత్సవం 6వ పేజీలో...





అమ్మకు నీరాజనం.. 'తానా' ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే 10వ పేజీలో...



మహానగరానికి మరో సిటీ రాక 14వ పేజీలో...




'ఆటా' ఆధ్వర్యంలో విజయవంతంగా మదర్స్ డే 8వ పేజీలో...



బహుభాషా చిత్రం యశోద... 11వ పేజీలో...

NCC Urban
30+ years of Delivering Excellence



RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12



NCC URBAN ONE
@ NARSINGI CIRCLE
Integrated township
with gated community

6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover.
Few Flats are available in Block-8 to 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors
Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

Premium Blocks - 9 & 10
with 3380sft units


All set and ready.
Few flats just left for you
for a Grandeur Living

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex




Toll-Free: 767-100-4000
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 91001 77701, 99498 33255, 80083 00381,
91001 77728, 70329 97961

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME



Green ALPHA


**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.


TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.



**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.





**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# ప్రధాని మోదీ మూడు రోజుల విదేశీ పర్యటన ఫలప్రదం

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల తన యూరప్ పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని ఇండియా వచ్చారు. ఐరోపా కూటమిలోని మూడు దేశాల పర్యటన తో ఆ దేశాలతో భారత్ సంబంధాలు మరింత బలపడ్డాయని చెబుతున్నారు. జర్మనీ డెన్మార్క్, ఫ్రాన్స్ పర్యటనల్లో మోదీ నార్డిక్ దేశాల ప్రధానులను కూడా కలుసుకుని వారితో ద్వైపాక్షిక వాణిజ్యం, పరస్పర సహకారం, పెట్టుబడులు వాతావరణ మార్పులు హరిత విద్యుత్ ఉత్పాదన వంటి వాటిపై చర్చలు జరిపారు.



అత్యధికంగా వాణిజ్యం పెట్టుబడుల ఒప్పందాలే జరిగాయి. కొత్త హరిత భాగస్వామ్యాలు వెలుగులోకి వచ్చాయి. వృత్తి నైపుణ్యం అభివృద్ధి, యూరోపియన్ భాగస్వాములతో పరస్పర సహకారం మరింత పెంపొందించుకునేదిగా సాగిందని విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి వెల్లడించారు. అలాగే ప్రధాని మోదీ కూడా తన ఫ్రాన్స్ పర్యటన ఫలప్రదం అయిందని తన ట్విట్టర్‌లో ట్వీట్ చేసారు. ఇమ్మాన్యు యేల్ మాక్రాన్‌ను కలుసుకుని వివిధ అంశాలపై సమగ్ర చర్చలు జరిగాయని, ఫ్రెంచ్ ప్రభుత్వం తనపట్ల చూపించిన గౌరవాన్ని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన చివరిరోజు పర్యటనలో మోదీ ప్యారిస్‌లో కొంత సమయం గడిపారు. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మళ్లీ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్భంగా ఆయన్ను కలిసి స్వయంగా అభినందనలు తెలిపారు. ద్వైపాక్షిక, పరస్పర ప్రయోజనాలపై మాక్రాన్‌తో చర్చలు జరిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు రష్యా ఉక్రెయిన్‌పై దాడులు అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ అంశమే ప్రధాని మోదీ పాల్గొన్న ఐదుదేశాల నార్డిక్ సదస్సులో ప్రస్తావనకు వచ్చింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఏ ఒక్కరూ విజయం సాధించరని, యుద్ధం వల్ల నష్టాలేమిగులుతాయని మోదీ అన్నారు. చిన్నదేశాల అభివృద్ధికి యుద్ధం విఘాతం కలిగిస్తుందని అన్నారు. కొపెన్ హ్యాగన్ నుంచి వచ్చిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని మెట్టే ఫ్రెడ్రిక్‌సన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం అయ్యాయన్నారు. రెండో విడతగా జరిగిన భారత్ నార్డిక్ సదస్సు ఆర్థికరికవరీ, వాతావరణ మార్పులు, పునరుత్పత్తి విద్యుత్, ప్రపంచ రక్షణ, భద్రత అంశాలపైనే జరిగిందని విదేశాంగ ప్రతినిధి తెలిపారు. ఈ సదస్సుతోపాటే ప్రధాన ఇమోడీ వేరువేరుగా నార్డిక్ దేశాల ప్రధానమంత్రులతో భేటీ అయ్యారు. నార్వే, స్వీడన్, ఐస్‌లాండ్, ఫిన్‌ల్యాండ్ దేశాల ప్రధానమంత్రులు మోదీని కలిసిన వారిలో ఉన్నారు. ఇక పర్యటన తొలిరోజున ప్రధాని మోదీ జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్‌తో బెర్లిన్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సహకారం, వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రాంతీ, అంతర్జాతీయ పరిస్థితులపై చర్చలు జరిగాయి. అలాగే బెర్లిన్ డెన్మార్క్‌లలోని భారతీయ సంతతికి చెందిన కుటుంబాలనుద్దేశించి కూడా మాట్లాడారు.




**ప్రవాస భారతీయుల ఘనస్వాగతం**

వాణిజ్య ఒప్పందాలు.. పరస్పర సహాయ సహకారాలే లక్ష్యంగా ప్రధాని మోదీ యూరప్ టూర్ కొనసాగింది. ప్రధాని మోదీకి గ్రాండ్‌గా ప్రవాస భారతీయులు స్వాగతం పలికారు వచ్చే ఎన్నికల్లో వన్స్‌మోర్ అంటూ నినదించారు. ప్రధాని మోదీ విదేశాలకు వెళుతున్నారంటేనే పెద్ద చర్చ ఆయన ఏ పర్యటన చేసినా దాని వెనుకో టార్గెట్ ఉంటుంది. ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, పెట్టుబడుల ఆహ్వానం, సాంస్కృతిక, రక్షణ, వాణిజ్య రంగాలలో భారత్‌కు చేకూర్చబోయే లాభాల ఎజెండాగా ప్రధాని మోదీ టూర్ ఉంటుంది. మే 2న మొదలైన ప్రధాని మోదీ యూరప్ టూర్ చాలా బిజీ బిజీగా సాగింది. మొత్తం 65 గంటల టూర్ అందులో 25 సమావేశాలు 8 మంది ప్రపంచ దేశాల నేతలతో వరుస భేటీలు ప్రధాని టూర్ హైలైట్స్‌గా నిలిచాయి. ఆయా దేశాల అధినేతలతో మాత్రమే కాదు తన స్వాగతం పలికేందుకు వచ్చిన చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. జర్మనీ, డెన్మార్క్ దేశాలలో ఒక్కోరాత్రి బస చేసిన ప్రధాని మోదీ మిగిలిన రెండు రాత్రులు విమానం ప్రయాణంలోనే గడిపారు. మోదీ తన పర్యటనలో డెన్మార్క్ రాజ వంశీయులకు, పలు దేశాల ప్రధానులకు విలువైన బహుమతులు అందజేశారు. భారత్‌లో వివిధ ప్రదేశాల వారసత్వాన్ని ప్రతిబింబించే వస్తువులను.. వారందరికీ ప్రధాని మోదీ అందించారు. భారతదేశ వైవిధ్యమైన వారసత్వాన్ని ప్రతిబింబించే వస్తువులను మోదీ బహుమతులుగా అందించారు. డెన్మార్క్ మహారాణి మార్గ్రెత్-2కు గుజరాత్ నుంచి తీసుకెళ్లిన రోగాన్ పెయింటింగ్‌ను ప్రధాని మోదీ కానుకగా అందజేశారు. ప్రధాని తన భేటీలో ద్వైపాక్షిక సంబంధాలు మాత్రమే కాదు. ఏకకాలంలో 8 మంది దేశాధి నేతలతోనూ బేటీ అయ్యారు. అంతేకాదు 50 మంది ప్రముఖ వాణిజ్యవేత్తలతో సమావేశం నిర్వహించారు. ఆయా దేశాల్లో ప్రవాస భారతీయులను, భారత సంతతికి చెందిన వారిని కలుసుకున్నారు. బెర్లిన్‌లోని పోట్స్‌డామర్ ప్లాట్జ్‌లో భారతీయ ప్రవాసులతో మాట్లాడుతూ .. "ఈ రోజు, నేను నా గురించి లేదా మోదీ ప్రభుత్వం గురించి మాట్లాడటానికి ఇక్కడకు రాలేదు. కోట్లాది మంది భారతీయుల సామర్థ్యాల గురించి నేను మీతో మాట్లాడాలను కుంటున్నాను. వారిపై ప్రశంసలు కురిపించండి. నేను కోట్లాది మంది భారతీయుల గురించి మాట్లాడేటప్పుడు అందులో నివసించే ప్రజలే కాకుండా ఇక్కడ నివసించే వారు కూడా ఉన్నారు." "మేము ఈ సంవత్సరం 75 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకుంటున్నాము. స్వతంత్ర భారతదేశంలో జన్మించిన మొదటి ప్రధానమంత్రిని నేనే. 100 సంవత్సరాల స్వాతంత్ర్యం జరుపుకునే సమయంలో భారతదేశం ఉండే శిఖరం, భారతదేశం దశలవారీగా బలంగా అడుగులు వేస్తోంది. ఆ లక్ష్యం వైపు వేగంగా నడుస్తోంది" అని ప్రధాని అన్నారు. మోదీ తన ప్రసంగంలో," దేశ్ ఏక్ థే, సంవిధాన్ దో థే. క్యూన్ ఇత్నీ దేర్ లగీ. పురానే జమానే మే కెహ్తే ట్యూబ్ లైట్ (ఇది ఒక దేశం, కానీ రెండు రాజ్యాంగాలు ఉన్నాయి. ఇంతకు ముందు ఎందుకు ఇంత సమయం పట్టింది? , దీనిని ట్యూబ్ లైట్ అని పిలుస్తారు)." జమ్మూ కాశ్మీర్‌కు మంజూరు చేసిన ప్రత్యేక ప్రతిపత్తిని ప్రస్తావిస్తూ, ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలను కొనసాగించినందుకు గత ప్రభుత్వాలను హేళన చేస్తూ ఆయన ఇలా అన్నారు. తన గంట ప్రసంగంలో, మోదీ భారతీయ కమ్యూనిటీని వారి స్వస్థలాలలో భారతీయ మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెట్టాలని, యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని.. విదేశాలలో భారతదేశం తయారు చేసిన ఉత్పత్తులను ప్రాచుర్యం పొందాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన మొత్తం భారత్‌ను మార్కెటింగ్ చేస్తున్నట్లుగానే ఉంటుంది. పెట్టుబడి పెట్టడానికి మంచి ప్రదేశం అంటూ విదేశాల్లో ఉండే భారతీయులకు ఆహ్వానం పలుకుతూ.. విదేశీయులను ఆకర్షించేలా మోదీ ప్రసంగిస్తారని విమర్శకులు కూడా అంటారు.

జర్మనీలో స్థిరపడిన ప్రవాస భారతీయులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారతదేశంలో డిజిటల్ విప్లవాన్ని ప్రశంసిస్తూ, ప్రత్యక్ష ప్రయోజన బదిలీల ద్వారా సంక్షేమ పథకాలను వేగవంతమైన మరియు ప్రత్యక్ష పంపిణీని ఎలా నిర్ధారిస్తున్నారో మోదీ నొక్కిచెప్పారు.

# హైదరాబాద్‌లో గూగుల్ క్యాంపస్‌కు శంకుస్థాపన




అమెరికా వెలుపల అతిపెద్ద గూగుల్ క్యాంపస్ నిర్మాణానికి గచ్చిబౌలిలోని నానక్‌రాంగూడలో అంకురార్పణ జరిగింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద గూగుల్ క్యాంపస్‌కు ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు ఇటీవల శంకుస్థాపన చేశారు. 7.3 ఎకరాల్లో 30 లక్షల 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే సువిశాల భవన నమూనాను ఆవిష్కరించారు. అమెరికాలోని మౌంటెన్‌వ్యూలో ఉన్న గూగుల్ ప్రధాన కార్యాలయం తరువాత హైదరాబాద్ క్యాంపసే అతి పెద్దది. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో 7.3 ఎకరాల్లో పర్యావరణ హితంగా ఈ కార్యాలయాన్ని నిర్మించనున్నారు. ఈ భవనంలో సుస్థిరత్వం, ఇంధన సామర్థ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. నైపుణ్యంగల టెక్ వర్క్‌ఫోర్స్ కు ఆరోగ్యకర, సహకార వర్క్‌ప్లేస్‌ను ఈ క్యాంపస్ అందించనున్నది. ఈ సందర్భంగా గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్నది. దీంతో డిజిటల్ తెలంగాణ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం తరపున మరో ముందడుగు పడిందని కేటీఆర్ తెలిపారు.

హైదరాబాద్‌లో గూగుల్ శాశ్వత క్యాంపస్ నిర్మాణంతో 'డిజిటల్ తెలంగాణ'లక్ష్యానికి మరింత బలం చేకూరనున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌కు ఉన్న ఉజ్వల భవిష్యత్తు, ఇక్కడి నైపుణ్యాలను దృష్టిలో పెట్టుకొని గూగుల్ ఇక్కడ తన మూలాలను మరింత పదిలం చేసుకొంటున్నందుకు సంతోషంగా ఉన్నదని తెలిపారు. గూగుల్ 2017 నుంచి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నదని చెప్పారు. డిజిటల్ తెలంగాణ ఆలోచనకు మద్దతు ఇవ్వడంతోపాటు డిజిటల్ రంగంలో పౌరులు సాధికారత సాధించాలనే పరస్పర లక్ష్యాన్ని సాధించడానికి గూగుల్ తోడ్పాటు అందిస్తున్నదని పేర్కొన్నారు. గూగుల్‌తో జరిగిన మునపటి ఒప్పందాలు అన్ని వర్గాల్లో సానుకూల మార్పులు తెచ్చే గొప్ప కార్యక్రమాలకు దోహదపడ్డాయని చెప్పారు. తాజా ఒప్పందం యువత, మహిళలు, విద్యార్థులు, పౌరసేవల్లో సమూల మార్పులకు శ్రీకారం చుడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాష్ట్ర పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో గూగుల్ కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి హైదరాబాద్ నగరం తమ అతిపెద్ద ఉద్యోగ స్థావరాల్లో ఒకటిగా ఉన్నదని గూగుల్ ఇండియా కంట్రీ హెడ్, ఉపాధ్యక్షుడు సంజయ్ గుప్తా తెలిపారు. తమ కార్యకలాపాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. తాజా ఒప్పందం ద్వారా యువత ఉపాధికి సరైన నైపుణ్య శిక్షణ, డిజిటల్ నైపుణ్యాల్లో మహిళా పారిశ్రామికవేత్తలకు సహకారం, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు ప్రభుత్వం చేస్తున్న కృషికి గూగుల్ మద్దతు ఇస్తుందని వివరించారు. ఈ కొత్త ఒప్పందం ద్వారా యువత, మహిళలు, విద్యార్థులకు నైపుణ్య శిక్షణ లభించనుందన్నారు. పౌరసేవల్లో మార్పులు రానున్నాయని చెప్పారు. గూగుల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యనందిస్తున్నట్లు తెలిపారు. టాస్క్ ద్వారా యువతకు డిమాండ్ ఉన్న రంగాల్లో గూగుల్‌తో కలిసి సర్టిఫికెట్ కోర్సులు అందించి స్కాలర్‌షిప్పులు కూడా ఇవ్వనున్నామన్నారు. అగ్రిటెక్‌లో గూగుల్ ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందన్నారు. ప్రజారవాణా మరింత మెరుగయ్యేందుకుగాను గూగుల్ మ్యాప్ సేవలను కంపెనీ మరింత విస్తరించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఒప్పందంలో భాగంగా వీ హబ్‌తో కలిసి వుమెన్ పేరుతో మహిళలను నానో, మైక్రో వ్యాపార రంగాల్లో రాణించేందుకు కావాల్సిన సాంకేతికపరమైన పరిజ్ఞానాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఈ ఎంవోయూలో భాగంగా గూగుల సంస్థ కొలాబరేటివ్ టూల్ ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ విద్యనందించనుందన్నారు. గూగుల్ కెరీర్ ద్వారా అర్హులైన యువతకు ఐటీ సపోర్ట్, ఐటీ ఆటోమేషన్, యూఎక్స్ డిజైన్, డేటా అనలిటిక్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వాటిలో సర్టిఫిక్ కోర్సులతో పాటు స్కాలర్‌షిప్‌లు అందించనున్నామన్నారు. ఈ ఒప్పందం కార్యక్రమంలో గూగుల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కాల్‌అవే గోల్ఫ్.. రూ.150 కోట్లతో అతిపెద్ద డిజిటెక్ కేంద్రం

మౌలిక వసతుల్లో దేశంలోని ఇతర నగరాల కంటే హైదరాబాద్ ముందు ఉన్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని రాయదుర్గంలో ఉన్న నాలెడ్జ్ సెంటర్‌లో అమెరికాకు చెందిన కాల్‌అవే గోల్ఫ్ సంస్థ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కాల్‌అవే సంస్థ ఆఫీస్ ఏర్పాటవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో డిజిటెక్ కంపెనీలు చాలా ఉన్నాయన్నారు. శాండియాగోలో క్వాల్కం కేంద్ర కార్యాలయం ఉందని, సంస్థ తన రెండో పెద్ద కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆపిల్, గూగుల్, ఉబర్, నోవార్టిస్ వంటి సంస్థలు నగరానికి వచ్చాయని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఆయా సంస్థల రెండో పెద్ద క్యాంపస్‌లు హైదరాబాద్‌లోనే ఉన్నాయని తెలిపారు. ప్రపంచంలోనే అమెజాన్ అతిపెద్ద సెంటర్ నగరంలో ఉన్నదని చెప్పారు. కాల్‌అవే కూడా మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కోరుకుంటున్నామని వెల్లడించారు.



మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:11 May : 2022 Issue: 12

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టిన కేసీఆర్

## ఘనంగా టీఆర్ఎస్ 21వ ఆవిర్భావ దినోత్సవం




తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవం ఇటీవల అంగరంగ వైభవంగా జరిగింది. జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తామంటూ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో జరిగిన ఈ ప్లీనరీ పార్టీని జాతీయ రాజకీయాల్లో తీసుకువెళ్ళాలని నిర్ణయం తీసుకున్నారు.

తెలంగాణ ప్లీనరీ సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు. జాతీయ స్థాయిలో రాజకీయాలు నెరపేందుకు తనని తాను సిద్ధం చేసుకుంటున్న వైనాన్ని వివరించారు. వివాదాలకు దూరంగా తన సహజ శైలికి కూడా దూరంగా పెద్దగా ఏ ఇబ్బంది ఎవ్వరికీ రానివ్వకుండా నొప్పించక తానొవ్వక అన్న రీతిలోనే మాట్లాడారు. తెలంగాణ కోసం టీఆర్ఎస్ పుట్టినట్లే.. దేశం కోసం ఒక శక్తి తప్పకుండా పుడుతుంది. ఈ దేశం కోసం టీఆర్ఎస్ ఉజ్వలమైన పాత్ర పోషిస్తుంది. తెలంగాణ ఉద్యమం తరహాలోనే భూకంపం పుట్టించి విద్రోహ శక్తులను తరిమికొడుదాం. టీఆర్ఎస్ పార్టీ 21వ ప్లీనరీ వేదికగా సీఎం కేసీఆర్ దేశంలో జరుగుతున్న పరిణామాలపై ఆగ్రహం వ్యక్తం చేసి తాము ఏం చేయబోతున్నామో తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)ని భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) చేయాలని కొంతమంది ఎమ్మెల్యేలు కోరుతున్నారని తన మనసులోని మాటను బయటపెట్టారు.

ముఖ్యంగా ఇవాళ దేశానికి ప్రత్యామ్నాయ కూటమి కన్నా ప్రత్యామ్నాయ విధానాలు ఉన్న నాయకత్వం కావాలని పదే పదే చెప్పారు. ఆ విధంగా శ్రేణులకు సైతం దిశానిర్దేశం చేశారు. ఇరవై ఏళ్లకు పైగా తమ పార్టీని నడిపిన వైనాన్ని ఆయన స్మరించుకున్నారు. అదేవిధంగా ఉద్యమ చరిత్రను సైతం ఉటంకించారు. కానీ కేటీఆర్ మాత్రం ఆయనకు పూర్తి భిన్నంగా మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించారు. ఓ విధంగా కేటీఆర్ స్పీచ్ లో పొలిటికల్ పంచ్ లు కానీ సెటైర్లు కానీ ఎక్కువగానే ఉన్నాయిప. మాట్లాడితే మోడీని ప్రశసించేందుకు సిద్ధం అయ్యే నేతలు తాము కట్టిన కాళేశ్వరంను ఎందుకు ప్రశంసించడం లేదు అని అన్నారు. ఉన్న ఉద్యోగాలను తీసి వేస్తున్నారని మండిపడ్డారు. దీంతో పార్టీ కార్యకర్తలు కేటీఆర్ ప్రసంగానికి ఫిదా అయ్యారు.



ఎన్టీఆర్ హిస్టరీ క్రియేట్ చేస్తే.. కేసీఆర్ హిస్టరీతో పాటు జాగ్రఫీని కూడా క్రియేట్ చేసారంటూ కేసీఆర్‌పై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. అన్ని రాష్ట్రాలకు సీఎంలు ఉంటారు. కానీ మన తెలంగాణకు రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇది గొప్ప విషయమన్నారు. దశాబ్దాల చరిత్రలో ఎంతో మంది రాజకీయ పార్టీలు పెట్టినా, ఎన్నో ప్రయత్నాలు చేసినా.. ఇద్దరే మహానుభావులు చరిత్రలో నిలబడిపోయారు. మొదటి వ్యక్తి ఎన్టీఆర్, రెండో వ్యక్తి కేసీఆర్ అని కేటీఆర్ అన్నారు. ఎన్టీఆర్ హిస్టరీ క్రియేట్ చేశారు.. కేసీఆర్ హిస్టరీతో పాటు జాగ్రఫీని కూడా క్రియేట్ చేశారని కేటీఆర్ ప్రశంసించారు.

**టీఆర్ఎస్ ప్లీనరీకి హాజరైన ఎన్నారైలు**

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీఆర్ఎస్ ప్లీనరీకి టీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాలతో పాటు వివిధ దేశాల ఎన్నారై ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ బిగాల మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ ఆ లక్ష్యాన్ని నెరవేర్చిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా పురోగమిస్తుందన్నారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒమన్, జర్మనీ, చైనా, ఫిలిప్పీన్స్, ఖతార్, నార్వే, జాంబియా, మారిషన్, టాంజానియా, దక్షిణాఫ్రికా, మలేషియా, బహ్రెయిన్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ, యూకే తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మే 13 నుండి నారాయణవనం బ్రహ్మోత్సవాలు

నారాయణవనం లోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మే 13 నుండి 21వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలను సమష్టి కృషితో విజయవంతం చేయాలని టీటీడీ జెఈవోశ్రీ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం సాయంత్రం బ్రహ్మోత్సవాల నిర్వహణ పై అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మం మాట్లాడుతూ, ఉత్సవాలలో 13వ తేదీ ధ్వజారోహణం, 17వ తేదీ గరుడ వాహనం, 20వ తేదీ రథోత్సవం, మరియు కళ్యాణోత్సవం, 21వ తేదీ చక్రస్నానం ముఖ్యమైనవని అన్నారు. అవసరమైన మేరకు స్కౌట్స్, శ్రీవారి సేవకులను సిద్ధం గా ఉంచుకోవాలని సూచించారు. పంచగవ్య ఉత్పత్తుల అమ్మకాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భక్తులకు అన్న ప్రసాదాల వితరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఆలయానికి అవసరమైన ఇత్తడి పాత్రలు, పోటు కార్మికులను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధర్మప్రచార పరిషత్ ద్వారా భజనలు, కోలాటాలు ఏర్పాటు చేయాలన్నారు. డిప్యూటి ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవోశ్రీ దుర్గ రాజు, విజివో శ్రీ మనోహర్, అదనపు ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్, ఈఈ శ్రీ మనోహర్, విద్యుత్ విభాగం డిఈ శ్రీ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జెఈవో మాడవీధులను, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా చలువ పందిల్లు వేయాలని అధికారులను ఆదేశించారు. తరువాత శ్రీ అవనాక్షమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.




# గడపగడపకూ వైఎస్సార్‌సీపీ



రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన ప్రయోజనంను వివరించేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు ప్రజల ముందుకు గడపగడపకూ వైఎస్సార్‌సీపీ కార్యక్రమం పేరుతో వస్తున్నారు. సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఒక్కో సచివాలయం పరిధిలో రెండు రోజులపాటు పర్యటించి.. ప్రతి ఇంటి గడపకూ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు వెళ్లనున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో 2019 ఎన్నికల్లో 50 శాతం ఓట్లు.. 151 శాసనసభ స్థానాలు, 22 లోక్‌సభ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ రికార్డు విజయాన్ని సాధించింది. అధికారం చేపట్టిన మూడేళ్లలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం అమలు చేసి.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం చెప్పారని రాజకీయ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా అర్హతే ప్రమాణికంగా.. ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా.. డీబీటీ (నగదు బదిలీ) ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ. 1,38,894 కోట్లు జమ చేశారు. కరోనా ప్రతికూల పరిస్థితుల్లో.. ఆర్థిక ఇబ్బందుల్లో.. నిరుపేద లబ్ధిదారులకు ఆర్థిక సమస్యలు లేకుండా చేశారని సామాజిక వేత్తలు ప్రశంసిస్తున్నారు. ఇళ్లు లేని 31 లక్షలకుపైగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి.. గృహాలను నిర్మిస్తున్నారు. ఏకంగా 17,005 ఊళ్ల (వైఎస్సార్ జగనన్న కాలనీలు)ను కట్టడం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని పరిశీలకులు చెబుతున్నారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా ఆధునికీకరిస్తున్నారు. రహదారులను అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు వీటన్నింటినీ ప్రతి ఇంటికీ వెళ్లి వివరించడంతో పాటు.. ఎన్నికల మేనిఫెస్టో, మూడేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులకు చేకూర్చిన ప్రయోజనాన్ని వివరిస్తూ సీఎం వైఎస్ జగన్ రాసిన లేఖను ఆ కుటుంబానికి అందించి, ఆశీర్వదించాలని కోరనున్నారు.

# టీటీడీ ఈవో నియామకం పూర్వజన్మ సుకృతం: జవహర్‌రెడ్డి

తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కేఎస్ జవహర్‌రెడ్డి ఆ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. టీటీడీ ఈవోగా ప్రస్తుతానికి అదనపు బాధ్యతలను టీటీడీ అదనపు ఈవో ఏవీ ధర్మారెడ్డికి ప్రభుత్వం అప్పగించింది. ఇకనుంచి జవహర్‌రెడ్డి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీ–ర్‌శర్మ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో జవహర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి కొలువులో 19 నెలలు భక్తులకు సేవలందించానని, ఇది పూ–ర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. టీటీడీ పాలన కాస్త భిన్నమైనదని, ఆలయ వ్యవహారాలు, అర్చక వ్యవస్థ కొత్త అనుభూతి నిచ్చాయని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి సందర్భంగా పేదవర్గాల వారికి స్వామివారి దర్శనం చేయించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. టీటీడీ ఈవో(ఎఫ్ఏసీ) ధర్మారెడ్డి టీటీడీ బోర్డు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. జేఈవో (ఆరోగ్యం, విద్య) సదాభార్గవి ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.





# ‘ఆటా’ ఆధ్వర్యంలో విజయవంతంగా మదర్స్ డే సెలబ్రేషన్స్

అమెరికా తెలుగు సంఘం ‘ఆటా’ ఆధ్వర్యంలో మదర్స్‌డే వేడుకలను చేసుకున్నారు. ఆటా అధ్యక్షులు భువనేష్ బుజాల, కాన్ఫరెన్స్ కన్వీనర్ సుధీర్ బండారు మరియు అన్ని కమిటీల సభ్యులు వాషింగ్టన్ డీసీ లో మూడు రోజులపాటు జూలై 1-3, 2022 జరగనున్నఆటా 17వ కన్వెన్షన్ యూత్ కాన్ఫరెన్స్ కొరకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ఆటా అధ్యక్షులు భువనేశ్ భుజాల మాట్లాడుతూ జులై 1 నుండి జులై 3 వరకు జరగనున్న ఆటా కన్వెన్షన్ మరియు యూత్ కాన్ఫరెన్స్ సందర్భంగా అన్ని కమిటీల సభ్యులు పరస్పరం సహకరించుకొని ఈ ఆటా 17వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కాన్ఫరెన్స్ కన్వీనర్ సుధీర్ బండారు ఒక్కొక్క కమిటీ ల సభ్యుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. మే 8, 2022 ఆదివారం రోజున మదర్స్ డే ని పురస్కరించుకొని కాన్ఫరెన్స్ కల్చరల్ ఛైర్ దీపికా బుజాల, కాన్ఫరెన్స్ కల్చరల్ అడ్వైజరీ సాయికంత రాపర్ల, కాన్ఫరెన్స్ సయ్యంది పాదం ఛైర్ సుధా రాణి కొండపు మరియు మహిళా స్పోర్ట్స్ కో-ఛైర్ ప్రశాంతి ముత్యాల అందరూ వర్జీనియాలో కేక్ కట్ చేసి ఘనంగా సెలబ్రేట్ చేసుకొన్నారు. అలాగే కాలిఫోర్నియాలోని శాండియాగోలో వుండే ఆటా మహిళలు అందరూ కేక్ కట్ చేసి మదర్స్ డే ని విజయవంతంగా సెలబ్రేట్ చేసు కొన్నారు. ఆటా 17వ మహాసభల మరిన్ని వివరాలకు www.ataconference.org చూడండి.




# ‘వేటా’ మదర్స్ డే సెలబ్రేషన్స్ మే 14న

ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మిల్పిటాస్ నగరంలో మే 14 న మదర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సెలబ్రేషన్స్ కి ముఖ్య అతిథిగా శాన్‌ఫ్రాన్సిస్కో ఇండియా కాన్సులేట్ జనరల్ డాక్టర్ టి.వి. నాగేంద్ర ప్రసాద్ హాజరవనున్నారు. టాలీవుడ్ గాయనీ గాయకులు సుమంగళి మరియు వేణు శ్రీరంగం మ్యూజికల్ హిట్స్ తో అందరినీ అలరించనున్నారు. స్థానిక యూనివర్సిటీ ఆఫ్ సిలికాన్ ఆంధ్ర సెంటర్ లో జరగనున్న ఈ మదర్స్ డే సెలబ్రేషన్స్ లో మంచి ఫుడ్, షాపింగ్, ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి.






ట్రై యాంగిల్ యునైటెడ్ తెలుగు అసోసియేషన్ TUTA,మాతృ దినోత్సవం వేడుక




మినిస్టర్ ఆఫ్ ఎక్స్టర్నల్ ఎఫైర్స్ ఫర్ స్టేట్ శ్రీ మురళీధరన్ గారితో ఆంధ్ర కళా వేదిక, ఖతార్ దోహా టీమ్





తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ TAL ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు హాజరైన తనికెళ్ల భరణి

# ఆటా ఆధ్వర్యంలో వివిధ పోటీలు

అమెరికన్ తెలుగు అసోసియేషన్, ఆటా 17వ కన్వెన్షన్ ఉమెన్స్ వింగ్ ఆధ్వర్యంలో వర్జీనియాలోని స్టెర్లింగ్‌లో ఏప్రిల్ 24న ఇండోర్ గేమ్‌లను నిర్వహించారు. ఈ వినోదభరితమైన పోటీలలో చిన్న, పెద్ద అని తేడా లేకుండా 150 మందికి పైగా మహిళలు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. మహిళా విభాగం చైర్ దీపికా బూజాల, శీతల్, ప్రశాంతి ముత్యాల, శ్వేత ఇమ్మడి , స్రవంతి, కరుణ గంగాధర్‌లు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీఠ వేస్తూ నిర్వహించబోయే ప్రారంభోత్సవ నృత్య రూపకంలో పాలు పంచుకునేందుకు మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఆటా కాన్ఫరెన్స్ మహిళా విభాగం చైర్ అపర్ణ కదిరి, ఉత్సాహ వంతులైన మహిళలందరూ రాబోయే పోటీలు మరియు క్రీడల కోసం నమోదు చేసుకోవాలని అభ్యర్థించింది. ఆటా కన్వెన్షన్ టీమ్ కాన్ఫరెన్స్‌లో భాగంగా రాబోయే కొద్ది నెలల్లో అమెరికా నలు చెరుగుల ఝుమ్మంది నాధం (పాటల పోటీలు), సయ్యంది పాదం (డ్యాన్స్ పోటీలు), అందాల పోటీలు మరియు మరిన్ని వినూత్నమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జూలై 1–3, 2022న వాషింగ్టన్‌డిసిలో జరిగే కాన్ఫరెన్స్‌లో ఫైనల్స్ నిర్వహిస్తారు. ఆసక్తిగల మహిళలందరూ అందాల పోటీకి నమోదు చేసుకోవాలని స్థానిక కోఆర్డినేటర్ వినయ అభ్యర్థించారు. అందాల పోటీలలో పాల్గొనే మహిళలు



అందరికి క్యాట్ వాక్, న్యూట్రిషన్ తదితర విషయాలలో వర్చ్యువల్ గా ద్వారా తర్ఫీదు ఇస్తారు. ఈ అందాల పోటీలు రాష్ట్రాల్లో నిర్వహించబడుతుంది. ఫైనల్స్ జూలై 1– 3 వాషింగ్టన్ DC లో జరగనున్న కన్వెన్షన్‌లో నిర్వహించ బడతాయి. స్పోర్ట్స్ కో–చైర్‌లు శీతల్ మరియు ప్రశాంతి ముత్యాల ఈ కార్యక్రమాన్ని గ్రాండ్‌గా విజయవంతం చేసినందుకు వాలంటీర్లు మరియు పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.


# కెంటకీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో సంగీత విభావరి



కెంటరీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో అమెరికాలోని కెంటకీ రాష్ట్రంలో లుయివిల్ నగరంలో సంగీత విభావరి కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ప్రముఖ సంగీత దర్శకుడు కోటీ సారథ్యంలో ఆయన బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కోటీ స్వరపరిచిన ఎన్నో హిట్ సినీ గీతాలను గాయనీ గాయకులు ఆలపించారు. ప్రజాదరణ పొందిన ఈ పాటలకు ప్రేక్షకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కెంటరీ తెలుగు సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ అడ్డాల మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎలాంటి కార్యక్రమాలూ నిర్వహించలేదని, కరోనా కేసులు తగ్గుముఖం పట్టడం, కొవిడ్ నిబంధనలు సడలించడం వల్ల ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోర్డు, కార్యనిర్వాహక బృందాన్ని సభకు పరిచయం చేశారు. తందూరి ఫ్యూజన్ వారు ప్రేక్షకులకు విందు భోజనం అందించారు. ఉపాధ్యక్షుడు ప్రసాద్ నడిరపల్ల వందన సమర్పణలో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు భారీగా తరలివచ్చారు.

# తానా కవితాలహరి జయప్రదం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహణలో ప్రతిష్ఠాత్మకంగా జరిగిన "తానా కవితాలహరి'కి మంచి స్పందన వచ్చింది. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవం వేడుకలు పురస్కరించుకుని ఏప్రిల్ 22 వ తారీకు తేదీ నుండి ఏప్రిల్ 24 వరకు వరుసగా మూడు రోజులు జరిగిన కార్యక్రమాలు విజయవంత మయ్యాయి. ఈ సారస్వత ఉత్సవాల ముగింపు రోజున తానా ప్రస్తుత అధ్యక్షులు శ్రీ అంజయ్య చౌదరి లావు, పూర్వ అధ్యక్షులు తాళ్ళూరి జయ శేఖర్, తానా ప్రధాన కార్యదర్శి వేమూరి సతీష్ ప్రసంగించారు. సాహిత్య వేదిక అంతర్జాతీయ సమన్వయకర్త శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ పరోక్ష నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో దేశవిదేశాల నుండి 75 మంది ఎంపిక చేశారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణాతో పాటు వివిధ ప్రాంతాల వారిని ఆహ్వానించామని నిర్వాహకులు ప్రకటించారు. కవితా రచన ప్రక్రియ సమాజ హితమే అభిమతంగా, సకలజనుల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగాలని, వర్ధిల్లాలి అని తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి ఆకాంక్షించారు. సాంస్కృతిక వారసత్వం కాపాడటం, జాతిని జాగృతం చేయడంలో సాహితీవేత్తల పాత్ర ఎంతో ఉంటుందని తాళ్లూరి జయ శేఖర్ అన్నారు. తానా ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ మాట్లాడుతూ మన సాంస్కృతిక వారసత్వం అన్ని రచనల్లోనూ ప్రతిఫలించాలి,



గతాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తును సూచిస్తూ కవులు తమ రచనలు చేయాలని సలహా ఇచ్చారు. తెలుగు వికాసం కోసం మనస్ఫూర్తిగా కృషి చేస్తామని, తెలుగు భాషా సంస్కృతి సాంప్రదాయాల విస్తరణకు ఎక్కడ ఎవరు ముందుకొచ్చి సహకరిస్తామని వేమూరి సతీష్ తానా తరఫున తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీ బుర్రా వెంకటేశం ఐ. ఏ. యస్ అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. మూడో రోజు ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మండపాటి శేషగిరిరావు ఉపన్యసించారు. వారు ఆయా రంగాల్లోని చేస్తున్న సేవా కార్యక్రమాలను విశదీకరించారు. గ్రంథాలయ సంస్థ రచయితలకు ఎలా ఉపయోగపడగలదో వివరించారు. విశిష్ట అతిథిగా సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల రావు హాజరయ్యారు.







# అమ్మకు నీరాజనం.. 'తానా' ఆధ్వర్యంలో ఘనంగా మదర్స్ డే సెలబ్రేషన్స్

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా 'తానా' మే 6 న నార్త్ కెరొలినా రాష్ట్రం, చార్లెట్ నగరంలో నిర్వహించిన మదర్స్ డే సెలబ్రేషన్స్.. అమ్మకు నీరాజనం పలికాయి. తానా ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి, విమెన్ ఎంపవర్మెంట్ ఛైర్ మాధురి ఏలూరి ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ సెలబ్రేషన్స్‌కు 400 మందికి పైగా మహిళలు హాజరయ్యారు. ముందుగా ఆహుతులందరికి మదర్స్ డే శుభాకాంక్షలతో స్వాగతం పలికి, విఘ్నేశ్వరుడిని సేవిస్తూ పాడిన పాటతో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. వర్జీనియా నుంచి అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఫ్యాషన్ మోడల్ చైతన్య పోలోజు.. అందరితో కలివిడిగా తిరుగుతూ కార్యక్రమానికి వన్నె తెచ్చారు.

సోలో, గ్రూప్ నృత్యాలు, స్కిట్లు, ఫ్యాషన్ షో, ఆట పాటలు ఇలా ప్రతి ఒక్క కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రెండు తరాల అమ్మల ఫ్యాషన్ షో ఈ మదర్స్ డే సెలబ్రేషన్స్ కే హైలైట్. దీంతో అందరూ తమ తమ అమ్మలతో మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. అలాగే సద్గురు లీడ్ చేస్తున్న సేవ్ సాయిల్ ఉద్యమానికి మద్దతుగా చేసిన నాటకం అందరినీ ఆలోచింపచేసింది. ఇక తెలుగు సినీ గాయని సత్య యామిని తన పాటలతో ప్రేక్షకులందరినీ ఉ ర్రూతలూగించింది. బాహుబలి, అఖండ, అల వైకుంఠపురంలో, వకీల్ సాబ్, రాధే శ్యామ్, అరవింద సమేత వంటి తాజా చిత్రాలలోని మెలోడీస్‌తో అబ్బురపరిచింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన మధు నెక్కంటి సమయానుసారంగా పదునైన సంభాషణలతో ఈవెంట్‌ను ముందుకు నడిపించారు. 'తానా' అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, టీం స్క్వేర్ ఛైర్మన్ సురేష్ కాకర్ల, అలాగే స్థానిక అపలాచియన్ నాయకులు పురుషోత్తమ చౌదరి గుదె, ఠాగూర్ మల్లినేని, రమణ అన్నె, సచీన్ద్ర ఆవులపాటి, రవి నాయుడు, రామ్ అల్లు, కేదార్ బలిసెట్టి, శ్రీపాద కాసులను వేదిక మీదకు ఆహ్వానించగా, తానాఅధ్యక్షులు అంజయ్య చౌదరి లావు వారికి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపి, తానా కార్యక్రమాలను వివరించారు. తదనంతరం తానా అపలాచియన్ రీజియన్ ప్రాంతీయ కార్యదర్శి నాగ పంచుమర్తి పరలోకంలో ఉన్న తన మాతృమూర్తి గురించి గత అనుభవాలను పంచు కున్నారు. దీంతో కార్యక్రమానికి విచ్చేసిన మాతృమూర్తులందరూ వేదిక పైకి వచ్చి మేమున్నా మంటూ కేక్ కట్ చేసి మనోస్థయిర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా 'అమ్మల అమ్మలకు ప్రత్యేకంగా..' అంటూ నాగ పంచుమర్తి కుటుంబం సమర్పించిన రాఫుల్ బహుమతులు అందించారు.

# ఆటా డీసీ కాన్ఫరెన్స్ సన్నాహక ఏర్పాట్లు ముమ్మరం

అమెరికన్ తెలుగు అసోసియేషన్ మొట్ట మొదటిసారిగా అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 17వ కాన్ఫరెన్స్, యూత్ కన్వెన్షన్‌ను జులై 1 నుంచి 3 తారీకు వరకు ఘనంగా నిర్వహించనున్నారు. వాషింగ్టన్ డీసీ వాల్తేర్ ఏ కన్వెన్షన్ సెంటర్లో ఈ కార్యక్రమం జరగనుంది. దీనికి ముఖ్య అతిథులుగా సద్గురు జగ్గీవాసుదేవ్, విజయ్ దేవరకొండ, రకుల్ ప్రీత్ సింగ్, కపిల్ దేవ్, బాలకృష్ణ తదితరులు విచ్చేయచున్నారు. ఆబాలగోపాలాన్ని తన సంగీతంతో ఉ ర్రూతలూగించే మాస్ట్రో ఇళయరాజా ట్రూప్ చేత మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నారు. ఎంతో మంది బిజినెస్, రాజకీయ, సామాజిక, సాహిత్య, కవులు కళాకారులు, ప్రముఖులు, మేధావులు హాజరవబోతున్న ఈ కార్యకమంలో దాదాపు 10,000 మందికి పైగా భాగస్వాములు అవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్, కేంద్ర టూరిజంశాఖ మంత్రి కిషన్ రెడ్డి, టీపీసీసీప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, కవిత, జి.ఎం.ర్. ఉపాసన కామినేని తదితరులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రెసిడెంట్ భువనేశ్ బుజాల అధ్యక్షతన సుధీర్ బండారు కన్వీనర్‌గా, క్యాపిటల్ ఏరియా తెలుగు సొసైటీ కో-హోస్ట్ గా వ్యవహరిస్తున్న ఈ కాన్ఫరెన్స్ కి ఉత్తర అమెరికాలో తెలుగు వారు పెద్ద ఎత్తున హాజరయ్యి తెలుగు వారి ప్రత్యేకతను చాటవలసిందిగా ఆటా కార్యవర్గం ఒక ప్రకటనలో తెలియ జేసింది. దాదాపు 2.3 మిలియన? చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ కన్వెన్షన్ సెంటర్ లో మినీ షాపింగ్ మాల్ తలపించనుంది. 200 పైగా ప్రత్యేక స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా రియల్ ఎస్టేట్, జ్యుయల్లరీ, చీరలు, ఇన్సూరెన్స్, ఇన్నోవేటివ్ అండ్ ఇన్వెస్ట్మెంట్ స్టాల్స్ ఏర్పాటు చేయబోతున్నారు. మిగిలి ఉన్న అతి కొద్ది వెండర్ బూత్ కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధంచి మరిన్ని వివరాల్లో కోసం https://www.ataconference.org/exhibits సంప్రదించగలరు.

## సీఎం జగన్‌ను కలిసిన ఆటా ప్రతినిధుల బృందం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆటా (అమెరికన్ తెలుగు అసోసియేషన్) ప్రతినిధులు సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి ఆటా తెలుగు మహాసభలకు ఆహ్వానించారు. వాషింగ్టన్ డీసీ జూలై 1 నుంచి 3 వరకు 17వ ఆటా తెలుగు మహాసభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సీఎం జగన్‌ని కలిసిన వారిలో ఆటా ప్రెసిడెంట్ భువనేష్ బూజల, ఆటా సెక్రటరీ, నార్త్ అమెరికాలో ఏపీ ప్రభుత్వ సలహాదారు హరిప్రసాదరెడ్డి లింగాల, ఆటా ఫైనాన్స్ కమిటీ ఛైర్మన్ సన్నీరెడ్డి, ఆటా అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ జయంత్ చల్లా ఉన్నారు.

# సమంత లీడ్‌రోల్‌లో నటిస్తున్న బహుభాషా చిత్రం యశోద...



పాన్ ఇండియా లెవల్లో తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం భాషల్లో విడుదలవుతున్న యశోద చిత్రం సమంతకు మంచి పేరు తెస్తుందని భావిస్తున్నారు. శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సమంత ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. హరీష్ శంకర్, హరీష్ నారాయణ్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ గతేడాది ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 12న విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తోంది. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్‌కుమార్, ఉన్నీ ముకుందన్ కూడా కీలకపాత్రలో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. వినూత్న కథలను ఎంచుకుంటూ వైవిధ్య పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత. 'ఏమాయ చేశావే' సినిమాతో ప్రేక్షకులను మాయ చేసిన ఈ బ్యూటీ ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టలతో బిజీగా ఉంది. ఈ చిత్రం ఆమెకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని భావిస్తున్నారు.

# పాన్ ఇండియా మూవీలో హీరో ప్రభాస్... దిశాపటని

ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా గడుపుతున్నాడు. ఇటీవలే 'రాధేశ్యామ్'తో లవ్ యాంగిల్ చూపించి ప్రేక్షకులను పలకరించిన ప్రభాస్ తన తదుపరి సినిమాలపై ఫుల్ ఫోకస్‌ను పెట్టేసాడు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్', నాగ్ అశ్విన్ దర్వకత్వంలో 'ప్రాజెక్ట్-కె సినిమాల షూటింగ్‌లలో ఏకకాలంలో పాల్గొంటున్నాడు. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ఈ సినిమా నిర్మితమవుతున్న ప్రాజెక్ట్- కె సినిమా ఇప్పటికే కొంతవరకూ షూటింగును జరుపుకుంది. ఇది పాన్ వరల్డ్ సినిమా అని నాగ్ అశ్విన్ చెప్పడంతో అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రభాస్ మోకాలు సర్జరీ కారణంగా షూటింగ్‌లకు దూరంగా ఉన్న ప్రభాస్ మళ్ళీ సినిమాల్లో నటించేందుకు రెడీ అయ్యారు. తాజాగా ఈయన ప్రాజెక్ట్-కె షూట్‌లో జాయిన్ అయినట్లు వార్త. ప్రస్తుతం ఈ సినిమా కోసం తోట తరణి పర్యవేక్షణలో హైదరాబాదులో మూడు భారీ సెట్లు వేశారు. ఈ కథ మొత్తానికి ఈ మూడు సెట్స్ చాలా కీలకం. ఈ మూడు సెట్స్ లోనే మేజర్ పార్టు షూటింగును జరపనున్నారు. ప్రస్తుతం ఈ సెట్స్ లోనే చిత్రీకరణ జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తాజా షెడ్యూల్లో ప్రభాస్.. అమితాబ్ .. దీపిక పాల్గొంటున్నారు.

తాజాగా ఈ చిత్రంలో దిశాపటాని కూడా నటించనున్నట్లు . ప్రాజెక్ట్-కె మేకర్స్ దిశాపటానికి వెల్‌కమ్ చెప్తూ ఫ్లవర్ బొకేను పంపారు. దీన్ని దిశా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వినీదత్ దాదాపు 500కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ద్వితియార్థంలో విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.





# ఎఫ్ 3 సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా?

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత శిరీష్ నిర్మిస్తున్న ఎఫ్ 2 సీక్వెల్ చిత్రం ఎఫ్ 3 షూటింగ్‌ను పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఈ చిత్రం నుండి ఫస్ట్ సింగిల్ గా 'లబ్ డబ్ లబ్ డబ్ డబ్బా..' .. స్పెషల్ సాంగ్ 'ఊ ఆ అహా అహా' సాంగ్ ను రిలీజ్ చేసిన తరువాత ఆడియన్స్ నుంచి మంచి స్పందనే వచ్చింది. సెకండ్ సింగిల్ ఇప్పటికే 10 మిలియన్ వ్యూస్ ను దక్కించుకొని దూసుకుపోతోంది. ఈ చిత్రంలో హీరోహీరోయిన్లుగా విక్టరీ వెంకటేశ్ , వరుణ్ తేజ్ , తమన్నా భాటియా , మెహరీన్ ఫిర్జాదా నటిస్తున్నారు. ఈ అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్ టైనర్ మే 27న గ్రాండ్ గా రిలీజ్ కానుంది.

## ఎన్నో ప్రత్యేకతలతో ఆకట్టుకునే కాక్షాయని ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రాజెక్టులు

# భువనేశ్వర్ హైట్స్




రియల్ ఎస్టేట్ రంగంలో 20 సంవత్సరాల అనుభవంతో వివిధ ప్రాజెక్టులను చేపట్టి సక్సెస్‌ఫుల్ బిజినెస్‌మ్యాన్‌గా మల్లిఖార్జున్ తమ్మినేని పేరు తెచ్చుకున్నాడు. 7 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి ఇప్పుడు 8వ ప్రాజెక్టును చేపట్టారు. లక్ష్మీనగర్ 1, లక్ష్మీ నగర్ 2 (యాదాద్రి) గణేశ్ ఎన్‌క్లేవ్ (ఆదిభట్ల), లక్ష్మీ ఎన్‌క్లేవ్ (కోహెడ), ప్రకృతి నిలయం (ఆలేరు), లక్కీనగర్ (చిన్నకందుకూరు, ఆలేరు), సురభి గార్డెన్స్ 1,2 (కొలనుపాక, ఆలేరు), రుద్రాక్షవనం (సిరిసిల్ల) ప్రాజెక్టులను చేపట్టిన అనుభవంతో మల్లిఖార్జున్ తమ్మినేని భువనేశ్వర్ హైట్స్ పేరుతో కొత్త ప్రాజెక్టును ఇటీవలే ప్రారంభించారు. దాదాపు 100 ఎకరాల ఈ మెగా రెసిడెన్షియల్ టౌన్‌షిప్ ఆలేరుకు సమీపంలోని చిన్న కందుకూరు దగ్గర, వరంగల్ హైవే ఫేసింగ్‌కు సమీపంలో ఈ ప్రాజెక్టు ఉంది. యాదగిరిగుట్ట నుంచి 5 నిముషాల్లో ఈ ప్రాజెక్టు ప్రాంతానికి వాహనంలో చేరుకోవచ్చు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ నుంచి 25 నిముషాల్లో డ్రైవ్ చేసుకుని రావచ్చు. వంగపల్లి, ఆలేరు రైల్వేస్టేషన్ నుంచి కాలినడకన చేరుకోవచ్చు. కొలనుపాక, జైన్‌టెంపుల్, ఆర్కియాలజీ మ్యూజియం, శ్రీ సోమేశ్వరస్వామి టెంపుల్ వంటి టూరిజం ప్రాంతాలకు దగ్గరలో ఈ ప్రాజెక్టు ప్రాంతం ఉంది. ఈ ప్రాజెక్టు చుట్టుప్రక్కలా ఎడ్యుకేషన్ సంస్థలు ఉన్నాయి. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న ఈ ప్రాజెక్టును కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నిర్మించనున్నారు. అలాగే ఈ ప్రాజెక్టుకు డిటిసిపి అనుమతి, రెరా అనుమతి ఉంది. ఫేజ్ 1,2,3,4,5గా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

వివిధ సౌకర్యాలు

100 ఎకరాల్లో డిసిటిపి మెగా హౌసింగ్ ప్రాజెక్టు ఎన్నో ప్రత్యేకతలతో నిండి ఉంది. ఒక ఎకరా భూమిలో కమర్షియల్ హెూటల్‌ను వివిధ సౌకర్యాలతో భారీగా నిర్మిస్తున్నారు. ఓనియన్ కట్ కాటేజెస్ పేరుతో 7 కాటేజీలను నిర్మిస్తున్నారు. ఒక్కో దాంట్లో 8మంది సభ్యులు ఉండవచ్చు. పెద్ద స్విమ్మింగ్ పూల్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నది. ఇందులో ఓపెన్ షవర్, హైజెనిక్ ఫిల్టర్స్, డ్రస్సింగ్ రూమ్స్, వాష్ రూమ్స్ ఉంటాయి. ఆర్చ్ ను చూడముచ్చటగా ఏర్పాటు చేస్తున్నారు. లాంజ్ మరో ప్రత్యేకంగా కనిపించనున్నది.







తమ్మినేని మల్లికార్జున్
మేనేజింగ్ డైరెక్టర్, కాక్ష్యాయని ఇన్ ఫ్రా డెవలపర్స్

### ప్రాజెక్టు ముఖ్యాంశాలు

**100 ఎకరాల్లో హౌసింగ్ ప్రాజెక్టు**
**గ్రాండ్ ఎంట్రన్స్ ఆర్చ్**
**40ఫీట్ మెయిన్ రోడ్**
**దీంతోపాటు ఫుట్‌పాత్‌లు అదనం**
**సిసి రోడ్లు**
**చిన్నారుల ఆటస్థలం**
**ఎవెన్యూ ప్లాంటేషన్**
**వందశాతం ఎకో ఫ్రెండ్లీ వెదర్**
**ఆకర్షణీయంగా పార్క్‌ల ఏర్పాటు**


నీటిధారల మధ్య కనిపించే 12 అడుగుల శివ విగ్రహం హైలైట్‌గా నిలవనున్నది. ఎసి, నాన్ ఏసి రెస్టారెంట్‌లలో 150 మంది కూర్చుని తినవచ్చు. ఇలా ఎన్నో ప్రత్యేకతలతో ఉన్న ఈ భువనేశ్వరి హైట్స్ గురించి మరిన్ని వివరాలకోసం ప్రాజెక్టు బ్రోచర్‌ను చూడవచ్చు.






SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA GOLDEN GATE
PHARMA CITY, HYDERABAD
HYDERABAD
PHARMA CITY
Our Projects
SAMOOHA
GREEN PHARMA ONE
SAMOOHA
PHARMA VALLEY
SAMOOHA
GOLDEN GATE
SAMOOHA
PHARMA VILLAGE
SAMOOHA
VAARI SONTHILLU
SAMOOHA
PHARMA AVENUE
CONTACT
7780698936 / 9652659730
www.samoohaprojects.com

# మహానగరానికి మరో సిటీ రాక




హైదరాబాద్ నగరానికి చేరువగా మరో మహానగరం ఆవిర్భవించనున్నది. ఓల్డ్‌సిటీ, న్యూసిటీ, హైటెక్‌సిటీతో పేరుగాం చిన హైదరాబాద్‌లో త్వరలో గ్రీన్‌సిటీ కూడా చోటు దక్కించుకోనుంది. జంటనగరాల దాహార్తి తీర్చిన హిమాయత్‌సాగర్, గండిపేట జంట జలాశయాల పరిరక్షణ కోసం అప్పటి ప్రభుత్వం ఇచ్చిన 111 జీవోను కేసీఆర్ ప్రభుత్వం ఎత్తివేయడంతో ఆ ప్రాంతాల్లో మరో సిటీ ఏర్పాటు కానున్నది. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల భూములు ఈ జీవో ఎత్తివేతతో బంగారుమయం కానున్నాయి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరిధిలోని 84 గ్రామాల్లో జీవో 111 ఆంక్షలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధికి కీలకం కానున్నది. ఈ జీవో ఆంక్షల కారణంగా హైదరాబాద్ చుట్టూ పక్కల ఉన్న ఈ 84 గ్రామాలు ప్రస్తుతం 120 గ్రామాలుగా రూపాంతరం చెందాయి. అయితే ఈ ప్రాంతాలు జీవో 111 కారణంగా అభివృద్ధికి అమడ దూరంలో నిలిచిపోయాయి. తాజాగా ప్రభుత్వం జీవోను ఎత్తివేయడంతో పాటు ఆంక్షలను తొలిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ప్రాంత భూములకు మహర్దశ పట్టనున్నది. ఆయా భూముల ధరలు రెండు, మూడు రెట్లు పెరగనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఆ ప్రాంతాల్లోని భూములే కాకుండా పరిసరాలు కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు విస్తృతం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 111 జీవో పరిధిలోని ప్రాంతాలు ఐటీ కారిడార్‌ను ఆనుకొనే ఉండడంతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కోకాపేట, వట్టినాగులపల్లి నుంచి మొదలై ఔటర్ మీదుగా శంషాబాద్ వరకు ఉన్న ప్రాంతమంతా ఐటీ కంపెనీలకు, నివాస ప్రాంతాలకు అత్యంత అనుకూలం. ఐటీ కంపెనీల ఏర్పాటు వల్ల కాలుష్యం తక్కువగా ఉండడం, వాక్ టు వర్క్ కాన్సెప్ట్‌తో ఐటీ కారిడార్ పరిధి శంషాబాద్ వరకు విస్తరించనుంది. దీనికనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించి అమలు చేయనుంది.

ఈ రెండు జిల్లాల పరిధిలోని 120 గ్రామాల ప్రజలు, అభివృద్ధికి సుదూరంలో 1.32 లక్షల ఎకరాల భూములున్నాయి. హైదరాబాద్ జిల్లా విస్తీర్ణం 217 చదరపు కిలోమీటర్లు కాగా, జీవో 111 పరిధిలో 538 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉంది. ఇప్పుడు ఈ భూములన్నీ ఇతర అవసరాలకు వినియోగంలోకి రానున్నది. తద్వారా ఈ ప్రాంతం అద్భుతంగా అభివృద్ధికి ఆనవాలుగా నిలువనుంది. ఐటీ, పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాంతం ఎంతో అనుకూలంగా ఉంది. హైదరాబాద్‌కు సమీపంలో, ఔటర్‌కు అత్యంత దగ్గర ఉండడంతో ఈ భూముల్లో అనేక పరిశ్రమలు, ఐటీ ఇండస్ట్రీస్ పెరగనున్నాయి. కొత్త కంపెనీలకు భూ కేటాయింపులతో పాటు అంతర్జాతీయ మల్టీ%౧% నేషనల్ ఐటీ కంపెనీలకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో 5వేలు ఎకరాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రస్తుతం 84 గ్రామాల్లో 30వేల ఎకరాలకు పైగా భూములకు ఆంక్షల ఎత్తివేతతో ఐటీ రంగం విస్తరించే అవకాశముంది. ఐటీ హబ్‌గా పేరున్న గచ్చిబౌలి ఈ ప్రాంతానికి చేరువగా ఉంది. జీవో ఎత్తివేతతో చేవెళ్ల, శంకర్‌పల్లి, కొత్తూరు వరకు ఐటీ పరిధి విస్తరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



ఈ ప్రాంతాల అభివృద్ధితో మరో సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది.

Sri Venkateshwara Infra Developers

# Sri Venkateshwara Developers

## Completed Projects :

Sri Venkateshwara's Electronic County @ Maheswaram — DTCP Approved Layout — Confirmed In LP No. 299/08/HRO/H2

Sri Venkateshwara's NASA COUNTY @ Annaram Village — DTCP Approved Layout

Sri Venkateshwara's Orange County @ Shadnagar & Raikal

Sri Venkateshwara's Fab City Pendyal Village, Maheswaram — DTCP Approved Layout

## Ongoing Projects :

Sri Venkateshwara's New City Enclave @ Kothur

Nasa County Phase 2 @ Raikal, Shadnagar.

Samruddhi farms @ Arutla, Kandi.

hmda Approved Layout 000023/LO/Plg/HMDA/2020

DTCP Approved Layout T.L.P. No. 257/2021/H

30 Acres of Prestigious Mega Farm Project

**For Bookings Please Call : 72879 37702**

Visit us : www.svinfradevelopers.com/



**SRI VENKATESHWARA INFRA DEVELOPERS**

P.V.R Complex Building, 2nd Floor, Near Appolo Pharmacy, Shaikpet Dargha, Hyderabad.

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT

TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project


# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed a commercial huge Hotel with all Amenities*







LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*

URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353